ప్రజాశక్తి
బుధవారం 27 నవంబరు 2024

ర్యాగింగ్‌కు పాల్పడితే భవిష్యత్ శూన్యం

శ్రీకాకుళం : ర్యాగింగ్‌కు పాల్పడితే భవిష్యత్ శూన్యమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వరకట్న నివారణ, యాంటీ ర్యాగింగ్ యాక్టుపై న్యాయ విజ్ఞాన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టిసారించాలని సూచించారు. ప్రతి వ్యక్తికీ విద్యార్థి దశ కీలకమన్నారు. తోటి విద్యార్థులతో స్నేహపూరిత వాతావరణంలో మెలగాలన్నారు. నేటి సమాజంలో వరకట్నం వధువు కుటుంబంపై పెను ఆర్థిక భారాన్ని మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వరకట్న వ్యవస్థ మహిళలపై నేరాలకు దారితీస్తోందన్నారు. వరకట్నం ఇవ్వడం, తీసుకోవడం కూడా నేరమన్నారు. కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ జి.ఇందిరా ప్రసాద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌కు ర్యాలీగా వస్తున్న రైతు, కార్మిక సంఘాల నాయకులు

పెల్లుబికిన ఆగ్రహం

- **కలెక్టరేట్, పలాస ఆర్‌డిఒ కార్యాలయం వద్ద కార్మికులు, రైతుల ధర్నా**
- **కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై మండిపాటు**
- **మోడీకి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారు**
- **వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు**

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికులు, రైతులు తమ ఆగ్రహాన్ని వెలిబుచ్చారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆల్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యాన కలెక్టరేట్ వద్ద చేపట్టిన ధర్నాకు అధిక సంఖ్యలో కార్మికులు, రైతులు తరలివచ్చారు. తొలుత స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహం నుంచి కార్మికులు, రైతులు జెండాలు చేతపట్టుకుని ర్యాలీగా బయలుదేరారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు, ఎం.ఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. కలెక్టరేట్ గేటు ముందు బైఠాయించి ఆందోళన చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు అందించారు.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ కార్పొరేట్లకు మేలు చేసే విధానాలను అవలంభిస్తోందని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు విమర్శించారు. ధర్నా సందర్భంగా ఎఐకెఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత పదేళ్ల కాలంలో కార్పొరేట్లకు రూ.16.50 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిందని గుర్తు చేశారు. ఈ ఏడాది అక్టోబరులో అదానీ కంపెనీకి రూ.12 వేల కోట్ల రుణం మాఫీ చేసిందని చెప్పారు. కార్మికులకు నెలకు ఇవ్వాల్సిన రూ.26 వేల కనీస వేతనం అందించడానికి చేతులు రావడం లేదన్నారు. పదేళ్ల కిందట నిర్ణయించిన కనీస వేతనమే అమలు చేస్తున్నారని, ధరల రెట్టింపుతో పేదల జీవితాలు దుర్భరంగా మారాయని విమర్శించారు. సుప్రీంకోర్టు చెప్పినా అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన స్కీమ్‌వర్కర్లను కార్మికులుగా గుర్తించడం లేదని విమర్శించారు. కార్మికులు కడుపు మండి తిరగబడతారనే ఉద్దేశంతో 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కేంద్రం మార్చిందని చెప్పారు. ఎన్నికల ముందు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం హామీని నిలబెట్టుకోకుండా రైతులను మోసం చేసిందని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌తో సహా భారీ పరిశ్రమలు, గనులు, సముద్రతీరాన్ని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు కారుచౌకగా కట్టబెడుతోందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో కలిసి కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని విమర్శించారు. అదానీతో కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాల వల్లే ప్రజలపై రూ.18 వేల కోట్ల భారం పడిందన్నారు. అక్రమాలకు పాల్పడిన అదానీని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను వీడకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పి.తేజేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి లేబర్ చట్టాలను అమలు చేసేందుకు సిద్ధమవుతుండగా, జిల్లాలోని కొన్ని పరిశ్రమల యాజమాన్యాలు అప్పుడే అమలు చేయడం ప్రారంభించేశాయన్నారు. శ్యాంపిస్టన్-2 యాజమాన్యం 30 ఏళ్లు దాటిన కార్మికులను తొలగించేందుకు ప్రయత్నించగా అడ్డుకున్నామని చెప్పారు. ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి కె.స్రవంతి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు, రైతులపై ఏమాత్రం ప్రేమ లేదన్నారు. కార్మికులు, రైతుల డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు మరిన్ని ఉద్యమాలు చేపట్టాలన్నారు. రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి తాండ్ర అరుణ మాట్లాడుతూ అబద్ధాలతో మోడీ ప్రజలను మోసగిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, ఎపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు పొందూరు చంద్రరావు, కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.రమణ, పి.ప్రసాదరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.ప్రసాదరావు, జి.సింహాచలం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి మాట్లాడారు. ఎఐయుటియుసి నాయకులు సురేష్, వైఎస్ఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్.వెంకటరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనను నిరసించారు. ఐఎఫ్‌టియు నాయకులు ఎస్.కృష్ణవేణి, ఎన్.నీలంరాజు, ఎఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.భాస్కరరావు, ప్రగతిశీల దళిత వేదిక నాయకులు సింహాచలం, అప్పారావు, పలు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహనరావు

కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

పలాస : కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోహనరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు జుత్తు వీరాస్వామి, బికెఎం నాయకులు చాపర సుందరలాల్, ఎఐసిసిటియు నాయకులు తామాడ సన్యాసిరావు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త పిలుపులో భాగంగా పలాస ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ముందుగా పలాస ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ధర్నా అనంతరం ఆర్‌డిఒ జి.వెంకటేష్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, రైతుసంఘం జిల్లా కన్వీనర్ సిహెచ్.వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు తమ్మినేని భాస్కరరావు, జీడి రైతుసంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్, సిఐటియు నాయకులు, ఎఐసిసిటియు, ఎఐఎఆర్ఎల్ఎ, ప్రగతిశీల కార్మిక సమాఖ్య, పిడిఎస్‌యు, కౌలు రైతుసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్య.కా.స రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు

వాయుగుండంపై అప్రమత్తం

- **వెయ్యి ఎకరాలతో ల్యాండ్ బ్యాంకు**
- **నియోజకవర్గ కేంద్రాల్లో బ్యాడ్మింటన్ కోర్టులు**
- **కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

వాయుగుండం కారణంగా జిల్లాలో ఈనెల 29వ తేదీ నుంచి వర్షాలు కురిసే అవకాశమున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌తో కలిసి మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసిపోకుండా చూడాలన్నారు. రైతులకు టార్పాలిన్లు, టెంట్లు, గోనె సంచులు, ఇతర అవసరమైన వసతులను అందించాలని సూచించారు. ధాన్యాన్ని ఎత్తైన ప్రదేశాల్లో నిల్వ ఉంచి, టార్పాలిన్లు కప్పి, నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరుచుకోవాలని, వచ్చిన ధాన్యం వచ్చినట్టు సేకరించాలని ఆదేశించారు.

వెయ్యి ఎకరాలతో ల్యాండ్ బ్యాంకు

మెళియాపుట్టి మండలంలో వెయ్యి ఎకరాలకు తక్కువ కాకుండా భూమిని సేకరించి ల్యాండ్ బ్యాంకును సిద్ధం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కేంద్ర నిధులతో ప్రతి నియోజకవర్గ కేంద్రంలో బ్యాడ్మింటన్ కోర్టులను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉండాలని, అందుకోసం ఎకరా చొప్పున భూమిని సేకరించాలని చెప్పారు. ఆయా చోట్ల ఇండోర్, అవుట్‌డోర్ కోర్టులను నిర్మిస్తామన్నారు. పల్లె పండగలో శంకుస్థాపనలు చేసిన అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. బూర్జ, పొందూరు, సంతబొమ్మాళి మండలాలు ప్రగతిని సాధించడంలో వెనుకబడి ఉన్నాయన్నారు. లక్ష్యాల సాధన దిశగా ముందుకు వెళ్లాలని చెప్పారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఉప కలెక్టర్లు పద్మావతి, అప్పారావు, వ్యవసాయ శాఖ అధికారి కె.త్రినాథస్వామి, జిల్లా పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్య, ఐసిడిఎస్ పీడీ బి.శాంతిశ్రీ, ఆర్ అండ్ బి ఎస్ఇ జాన్ సుధాకర్, సిపిఒ ప్రసన్నలక్ష్మి, డిఆర్‌డిఎ, డ్వామా పీడీలు కిరణ్ కుమార్, సుధాకర్, డిఎంహెచ్ఒ బి.మీనాక్షి, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు ధాన్యాన్ని జాగ్రత్త చేసుకోవాలి

శ్రీకాకుళం : అల్పపీడనం కారణంగా జిల్లాలో ఈనెల 29వ తేదీ నుంచి మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశమున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి త్రినాథస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే వరి కోతలు చేయని వారు వాయిదా వేసుకోవాలని సూచించారు. కోతలు పూర్తయి పొలంలో వరి పనలు ఉంటే కుప్పలు పెట్టుకొని టార్పాలిన్లతో కప్పి జాగ్రత్త చేసుకోవాలని తెలిపారు. నూర్పు చేసిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాల్లో భద్రపరచుకోవాలని, కళ్లంలో ధాన్యం ఉంటే బస్తాల్లో నింపుకొని ఇంటి వద్ద గానీ సమీపంలోని మిల్లు వద్ద గానీ భద్రపరచుకోవాలని సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు షెడ్యూలింగ్ లేకపోయినా ధాన్యాన్ని ఆయా మిల్లులకు తరలించుకోవచ్చని స్పష్టం చేశారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ రచనలో దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛా జీవితాన్ని అందించారన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టుకోవాల్సిన అవసరముందన్నారు. భారత రాజ్యాంగ పీఠికను జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు చదివి ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉప కలెక్టర్లు అప్పారావు, పద్మావతి, డిఎస్ఒ సూర్య ప్రకాశరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ బి.కరుణశ్రీ, కలెక్టరేట్ ఎఒలు సూర్యనారాయణ, రాజేశ్వర రావు, శ్రీనివాసరావు, చక్రవర్తి, ఎటిఒలు తవిటన్న, పి.గోగరాజు, డిటిలు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ధర్మాన్ని గౌరవించడం అందరి బాధ్యత

భారత రాజ్యాంగ ధర్మాన్ని గౌరవించటం మన అందరి బాధ్యత అని ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠికను పఠిస్తూ పోలీసు అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్మ్‌డ్ రిజర్వు డిఎస్‌పి ఎల్.శేషాద్రి, ఎఒ గోపీనాథ్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

'సంకల్పం'తోనే సన్మార్గం

- **మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**
- **ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి**

ప్రజాశక్తి - శ్రీకాకుళం

సంకల్పంతోనే విద్యార్థులు చదువుకున్న వయసులో చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సన్మార్గంలో నడవగలరని ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి అన్నారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను యువతకు వివరించి, వారిని చైతన్యపరిచి, అరికట్టేందుకు ప్రవేశపెట్టిన 'సంకల్పం' అవగాహనా సదస్సును రిమ్స్ వైద్య కళాశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సంకల్పం పేరిట మొదటి ప్రాధాన్యతగా గంజాయి నిర్మూలన, మహిళలు, చిన్నపిల్లలపై దాడుల నియంత్రణ, సైబర్ నేరాలపై అవగాహన, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మాదకద్రవ్యాలు నేడు సమాజం ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య అని అన్నారు. ప్రస్తుతం మారుమూల గ్రామాల్లో సైతం గంజాయి వినియోగం పెరిగిపోయిందన్నారు. జిల్లాలో గంజాయి వాడకం ఎక్కువగా ఉందని తెలిపారు. సరదాకు వాడే మత్తు పదార్థాల వల్ల క్రమేపీ నేరు ప్రవృత్తి వైపు సాగి భవిష్యత్ నాశనమవుతుందన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండాలని, ఒకవేళ అలవాటు పడిన వారెవరైనా ఉంటే ఎటువంటి సంకోచం లేకుండా డీ అడిక్షన్ సెంటర్‌లో చికిత్స పొందితే, వాటి నుండి బయటపడవచ్చన్నారు. అరెస్టుల కంటే అవగాహనతోనే మాదకద్రవ్యాలను నియంత్రించవచ్చన్నారు. అందుకే విద్యార్థులు, యువతలో చైతన్యం తీసుకొచ్చేందుకు 'సంకల్పం' కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కళాశాల పరిసర ప్రదేశాల్లో గంజాయి వంటి మత్తు పదార్థాల క్రయవిక్రయాలు చేస్తే పోలీసులకు తెలపాలని కోరారు. డ్రగ్స్‌తో పాటు ఇతర సమాచారాన్నీ తెలిపేందుకు రద్దీ ప్రదేశాలు, ఆర్‌టిసి కాంప్లెక్స్‌లు, కళాశాలల్లో పోలీస్ డ్రాప్ బాక్సులు ఏర్పాటు చేస్తున్నామని, వాటిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని తెలపాలని కోరారు. రిమ్స్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటాచలం మాట్లాడుతూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం డ్రగ్స్ నియంత్రణ, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై వైద్య విద్యార్థులు రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిఎస్‌పి సిహెచ్.వివేకానంద, టూ టౌన్ సిఐ ఈశ్వరరావు, ఎస్‌బి సిఐ ఇమాన్యూవల్ రాజు, రిమ్స్ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ ప్రకాష్, పద్మ, ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్‌పి మహేశ్వర రెడ్డి

మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

ఎమ్మెల్యే గొండు శంకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

శ్రీకాకుళం నగర అభివృద్ధిలో మౌలిక సదుపాయాల కల్పన కీలకమని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని పిఎన్ కాలనీలో రోడ్లు, కాలువ నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనపై దృష్టిసారించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. కాలువలు సక్రమంగా లేక మురుగునీరు రోడ్లపై ప్రవహించే పరిస్థితిని తీసుకొచ్చారని విమర్శించారు. దీన్ని మార్చాలన్న లక్ష్యంతో నగరంలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే నాగావళి నదీ పరివాహకంలో రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్రజలకు ఆమోదయోగ్యమైన మాస్టర్ ప్లాన్‌నూ రూపొందించామన్నారు. పి.ఎన్ కాలనీలో ప్రజలు ఎన్నో ఏళ్లుగా వేసవిలో తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని, దాన్ని పరిష్కరించడానికి రక్షిత మంచినీటి పథకాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ప్రసాదరావు, మున్సిపల్ ఇంజినీరు దక్షిణామూర్తి, కూటమి నాయకులు రెడ్డి గిరిజా శంకర్, పైడి రాజారావు, రాము, వెంకన్న యాదవ్, మాదారపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శంకర్


జాతీయ తైక్వాండో పోటీలకు సాక్షిత్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

హర్యానాలోని పంచ్‌కులా వేదికగా ఈనెల 29 నుంచి డిసెంబరు ఒకటో తేదీ వరకు నిర్వహించనున్న 38వ జాతీయ సబ్ జూనియర్ కూర్గీ, 13వ జాతీయ సబ్ జూనియర్ పూమ్ సే తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలకు నగరానికి చెందిన జామి సాక్షిత్ ఎంపికయ్యాడు. ఇటీవల ప్రకాశం జిల్లా కందుకూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో సాక్షిత్ సత్తా చాటి గోల్డ్ మెడల్‌ను సాధించాడు. అండర్ 50 కేజీల కూర్గీ విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ పోటీలకు బయలుదేరే ముందు తైక్వాండో జిల్లా అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను కలెక్టరేట్‌లో మంగళవారం కలవగా, ఆయన సాక్షిత్‌ను అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లో రాణించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

జాతీయ పోటీలకు రిఫరీగా గౌతమ్

జాతీయ పోటీలకు రిఫరీగా తైక్వాండో కోచ్ మజ్జి గౌతమ్ ఎంపికయ్యారు. ఈ మేరకు తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ జనరల్ ఆర్.డి మంగేశ్వర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. గౌతమ్ పలుమార్లు రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో టెక్నికల్ అఫీషియల్‌గా, రిఫరీగా పనిచేశారు. ఆయన్నూ కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను, జిల్లా ప్రతినిధులు నౌపడ విజయ్ కుమార్, వైశ్యరాజు మోహన్, గిడుతూరి వెంకటేశ్వరరావు, ఎం.సుధీర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.


సాక్షిత్‌ను అభినందిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

అర్హులైన పేదలకు ఇళ్లు

- **టెక్కలి నియోజకవర్గ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక**
- **రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

ప్రజాశక్తి - కోటబొమ్మాళి

ఇళ్లు లేని అర్హులైన పేదలకు ఎన్‌టిఆర్ ఇళ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మండలంలోని నిమ్మాడలో గల మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆర్‌అండ్‌బి, హౌసింగ్, నీటిపారుదల శాఖ అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల కోసం అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2014- 2019 కాలంలో ఇళ్లు మంజూరై ఆన్‌లైన్‌లో అర్హుల జాబితా లేని వాటినీ గుర్తించి పరిష్కరించాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. టెక్కలిలో అన్ని వసతులతో కూడిన ఆదర్శ కాలనీ నిర్మాణానికి సంకల్పించామన్నారు. టెక్కలి నియోజకవర్గ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు. ప్రతి రైతుకి సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ఎత్తిపోతల పథకాల ద్వారా రైతులకు సాగునీరు పూర్తిస్థాయిలో అందిస్తామన్నారు. పెండింగ్ ఉన్న వాటిని పూర్తి చేయాలని వాటికి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. ప్రస్తుతం నియోజవర్గంలో చేపడుతున్న పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. 52 పనులకు గానూ రూ.ఐదు కోట్లతో పనులు చేపడుతున్నట్లు అధికారులు వివరించారు. రహదారి నిర్మాణంతో పాటు మరమ్మతులూ చేపడుతున్నామన్నారు. కొన్ని పనులకు సంబంధించి శంకుస్థాపన చేయాల్సింది ఉందని తెలిపారు. నిర్మాణ పనులపై ఎప్పటికప్పుడు తమకు సమాచారం అందించాలని మంత్రి తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో గృహ నిర్మాణ, నీటిపారుదల, పంచాయతీరాజ్ డిఇ, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుందాం


పలాస : బ్రాహ్మణతర్లా ఉన్నత పాఠశాలలో 75 సంఖ్య ఆకృతిలో కూర్చున్న విద్యార్థులు


కవిటి : మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్న కళ్యాణి పాఠశాల విద్యార్థులు



బూర్జ : ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవంలో సూపరింటెండెంట్ డాక్టర్ దాసరి షకీల పాల్గొని మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం భారత రాజ్యాంగ స్వరూపమని కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ సిహెచ్.శ్రీనివాసకుమార్ డిప్యూటీ డైరెక్టర్ పైడి ప్రదీప్, పరిపాలనాధికారి. ఐ.వి.శ్రీనివాసచార్య పాల్గొన్నారు. మహిళా మహిళా కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు రాజ్యాంగం ప్రాధాన్యతను ప్రస్తావించారు. ముఖ్య వక్తగా గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం తరపున కె.శ్రీనివాసు పాల్గొని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశ రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ కో-ఆర్డినేటర్ సిహెచ్.కృష్ణారావు, పాల్గొన్నారు. ఎయిమ్స్ ఆధ్వర్యాన అంబేద్కర్ విగ్రహానికి సంఘం ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను, దళిత సంఘాల ఆధ్వర్యాన దళిత మహాసభ రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.బెంజిమెన్ ఆధ్వర్యాన ఆదివారంపేట నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బోనెల అప్పారావు, ఎస్‌సి, ఎస్‌టి టీచర్స్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు పోతుల దుర్గారావు, గంజి ఆర్ ఎజ్రా, పాల్గొన్నారు. నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ పీజీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లు రాజనీతిశాస్త్ర విభాగం ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.సురేఖ, కళాశాల ఎఒ బి.పద్మావతి ఐక్యుఎసి కో-ఆర్డినేటర్ ఆర్.హరిత, వైస్ ప్రిన్సిపాల్ ఎం.వి. సత్యనారాయణ, వై.పోలినాయుడు పాల్గొన్నారు. ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో కాంగ్రెస్ అధ్యక్షులు రెల్ల సురేష్, రాష్ట్ర ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి తెంబూరు మధుసూదనరావు, దంత త్రినాథరావులు, జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ కార్యదర్శి బుర్రి కుమార్ రాజు, డిప్యూటీ లైబ్రేరియన్ వివిజిఎస్ శంకరరావు, అసిస్టెంట్ లైబ్రేరియన్ పి.వి.భాస్కరరాజా, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో సిఇఒ రాజు, జిల్లా నీటియాజమాన్య సంస్థ కార్యాలయంలో ప్రాజెక్టు డైరెక్టర్ సుధాకరరావు అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. నగరంలోని బ్యాంకర్స్ కాలనీలో ఉన్న విశాఖ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ కె.మధుసూదనరావు విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ పి.రామారావు పాల్గొన్నారు. కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర సెట్‌శ్రీ సంయుక్తంగా కో-ఆర్డినేటరు వెంకట్ ఉజ్వల్, న్యాయవాది ఉమామహేశ్వరరావు, సెటశ్రీ సిఇఒ బి.వి.ప్రసాదరావు, జిల్లా పర్యాటక అధికారి ఎన్.నారాయణరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.వేణుగోపాల్, నాగభూషణం పాల్గొన్నారు.

రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం

ఇచ్ఛాపురం: రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని ఎమ్మెల్సీ నర్తు రామారావు విమర్శించారు. భారత్ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పట్టణంలో బస్టాండ్ కూడలి వద్ద ఉన్న బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి బోర పుష్ప, చైర్‌పర్సన్ ప్రతినిధి పిలక సంతోష్, ప్రకాశరావు పట్నాయక్, కె.మోహనరావు, ప్రేమ్‌కుమార్, సెల్లా దేవరాజు, ఆసి కృష్ణారెడ్డి, లోకనాథ్‌రెడ్డి, చిట్టిబాబు, పిట్టా మామయ్య పాల్గొన్నారు.

టెక్కలి : భారత రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని ఎస్‌సి, ఎస్‌టి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. నందిగాం మండలం సుభద్రపురంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభించిన ఈ బైక్ ర్యాలీ నందిగాం, తామరపల్లి, టెక్కలి, బృందావనం, దండుగోపాలపురం, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, పాకివలస, పరసరాంపురంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ముగించారు. కార్యక్రమంలో నాయకులు బోకర నారాయణరావు, సామ సంజీవరావు, కొంచాడ మోహనరావు, చల్లా రామారావు, కుప్పిలి కామేశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి రాహుల్, సీమల నీలాచలం, సురంగారావు, బసవల ధనుంజయరావు, తలసముద్రం సూర్యం పాల్గొన్నారు.

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ డాక్టర్ గోవిందమ్మ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ బేపల సతీష్ కుమార్, ఎ.రవికుమార్, కె.గొల్ల, రామారావు పాల్గొన్నారు. స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి బి.రూపావతి, కె.కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం.అనురాధ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఉపాధ్యాయులు కుర్మాన దాలయ్య, జగదీష్, నారాయణరావు పాల్గొన్నారు.

పోలాకి : పోలాకిలోని అంబేద్కర్ విగ్రహానికి రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎంపిడిఒ గరిమెళ్ల వెంకట రవికుమార్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్‌కుమార్, మాజీ సర్పంచ్ లుకలాపు రాంబాబు, కోడ తాతారావు, టెక్నికల్ అసిస్టెంట్ నాయుడు పాల్గొన్నారు.

పాతపట్నం : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి ఎస్ఐ బి.లావణ్య పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం లీగల్ అడ్వైజర్ మెట్ల రామారావు, సంఘం అధ్యక్షులు టి.లక్ష్మీనారాయణ, కార్యదర్శి రత్నకుమార్, సర్పంచ్ ప్రతినిధి సిర్ల జోగారావు, సిర్ల ప్రభాకరరావు, రామరాజు ఛారిటబుల్ ట్రస్టు అధినేత పారసెల్లి రామరాజు పాల్గొన్నారు.

రణస్థలం: ఎంపిడిఒ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి మండల ప్రత్యేకాధికారి బి.దుర్గారావు, ఎంపిడిఒ ఎం.ఈశ్వరరావు, ఎఒ వి.ధనుంజయరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

మెళియాపుట్టి : తహశీల్దార్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి తహశీల్దార్ బడే పాపారావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా, స్థానిక గ్రంథాలయంలో ఎంఇఒలు ఎస్.దేవేంద్రరావు, ఎం.పద్మనాభరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్లు నారాయణరావు, జగన్మోహనరావు, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల : రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా జాతీయ సేవా పథకం ఆధ్వర్యాన అంబేద్కర్ చిత్రపటానికి డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ మోహనరావు, జాతీయ సేవా పథకం కో-ఆర్డినేటర్ డాక్టర్ పెద్దింటి ముకుందరావు, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్లు వి.సింహాచలం, డాక్టర్ జి.ఈశ్వరరావు, టి.అసిరినాయుడు, ఆర్.పద్మావతి పాల్గొన్నారు.

కోటబొమ్మాళి : భారత దేశ సార్వభౌమ అధికారాన్ని, అభివృద్ధికి కృషి చేయాలని మండల న్యాయసేవా సంఘం అధ్యక్షులు, స్థానిక కోర్టు జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్.ప్రసన్నలత అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమె స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో కోర్టు సిబ్బంది, న్యాయవాదుల తో భారత రాజ్యాంగ పీఠికను ప్రమాణం చేయించారు.

లావేరు : లావేరు జెడ్‌పి పాఠశాలలో ఇన్‌ఛార్జి హెచ్‌ఎం మీసాల శ్రీనివాసరావు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.గోవిందరావు, ఉరిటి శ్రీనివాసరావు పాల్గొన్నారు. రాజ్యాంగం కోసం 4వ తరగతి చదువుతున్న విద్యార్థి శృతి ఇంగ్లీష్‌లో మాట్లాడారు.

కోటబొమ్మాళి: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, వైస్ ఎంపిపి దక్క రోజా, స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. దళిత నాయకులు బోకర నారాయణరావు, చల్ల రామారావు, సామ సంజీవరావు, బోనేల ఎల్లయ్య, కరజాన భాస్కరరావు పాల్గొన్నారు.

కవిటి: మండలంలోని నెలవంకలోని అంబేద్కర్ విగ్రహానికి ఎంపిడిఒ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి కుమార్ మోహన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కళ్యాణి ఆంగ్ల పాఠశాలలో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్, కవిటి సచివాలయంలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు, కవిటి ఎస్.వి.జె, కొత్తూరులోని ఆర్ష విజ్ఞాన భారతిలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.మల్లేశ్వరరావు, బివికె ప్రిన్సిపాల్ అనిల్, ఎస్‌సివిజె స్విజె ప్రిన్సిపాళ్లు ఎం.భాస్కరరావు, పి.సత్యనారాయణ, కళ్యాణి ఆంగ్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బిందుమాధవి, ఎఒ రాణి పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు

ఆమదాలవలస : రాజ్యాంగ స్ఫూర్తికి అడుగడుగున కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తున్నదని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని బొడ్డేపల్లిపేటలోని జగనన్న ప్రజా సేవా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన నివాళ్లర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఖండాపు గోవిందరావు, సురవరపు నాగేశ్వరరావు, చింతాడ వెంకటరమణ, దుంపల శ్యామ్ పాల్గొన్నారు.

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో డాక్టర్ భీమ్‌రావు రాంజీ, ప్రిన్సిపాల్ బి.శ్యాంసుందర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి జలుమూరు రవిబాబు పాల్గొన్నారు. అలాగే ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

పొందూరు: మండలంలోని కొంచాడ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంఇఒ-2 ఎంఇఒ-2 పట్నాన రాజారావు, తాడివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు గోపాలశెట్టి సాయికుమార్, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు లాభాల గున్నేశ్వరరావు అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

రణస్థలం : స్థానిక కొండములగాం ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ పి.కృష్ణ, ఉపాధ్యాయులు పి.పద్మజ, ఝాన్సీరాణి, పర్వీన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

సోంపేట : స్థానిక ఇందిరమ్మపేటలోని ప్రాథమిక పాఠశాలలో ఎంఇఒ జోరాడ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్ కుమార్, సర్పంచులు, ఎంపిటిలు పాల్గొన్నారు.

పలాస : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ కుప్పిలి నరసింహమూర్తి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు బెలగానప్రసాదరావు, గ్రంథాలయాధికారి పి.చిరంజీవులు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు కొండల మధుబాబు, తమ్మినేని వాసుదేవరావు, తమ్మినాన పాపారావు పాల్గొన్నారు. అలాగే బ్రహ్మణతర్లా ఉన్నత పాఠశాలలో 75 సంఖ్య ఆకృతిలో మానవహారంగా రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని పీటిక చవితి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు అప్పన్న, ఎస్.జ్యోతమ్మ, ఈశ్వరరావు పాల్గొన్నారు. సత్యసాయి విద్యా విహార్‌లో ట్రస్టు చైర్మన్ మల్లా రామేశ్వరరావు, సత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థి వైశ్యరాజు సాయిరామరాజు, ప్రిన్సిపాల్ ప్రీతీచౌదరి, పలాస మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ వసంతరావు, మండల పంచాయతీ విస్తీర్ణాధికారి మెట్ట వైకుంఠరావు, ఎఒ అనురాధ, ఎపిఎం జాంబవతి, ఎపిఎం అప్పలనరసమ్మ, కళ్యాణి, రామారావులు అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

కంచిలి : కంచిలిలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపిడిఒ వి.తిరుమలరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. సర్పంచులు గణప సీతారాం, డోక్కరి బలారాం తదితరులు ప్రభుత్వ కార్యాలయాల కూడళ్ల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

సరుబుజ్జిలి : ప్రభుత్వ జూనియర్ కళాశాల సరుబుజ్జిలిలో అంబేద్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఎం.నాగేంద్ర పూలమాలలు వేసి నివాళ్లర్పించారు., ఈ సందర్భంగా విద్యాయర్థులతో రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి రమేష్ సాహు, అధ్యాపకులు వినోద్ రాజు, శ్రీనివాసరావు, విజయ, సంగీత, ప్రసాద్, ప్రవీణ్, రేవంత్ పాల్గొన్నారు.

రణస్థలం రూరల్ : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

పలాస : కాశీబుగ్గ ఉన్నత పాఠశాల ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి హెచ్‌ఎం చిన్నంనాయుడు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.వేదవతి, ఎస్.భీమశంంకర్, బి.పాపారావు, జి.జయరాం, యు.వేణుగోపాల్ పాల్గొన్నారు.

కొత్తూరు : రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు చింతాడ రవికుమార్, పారాపురంలో బొడ్డేపల్లి కృష్ణారావు, మెట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రామరాజు ఛారిటబుల్ ట్రస్టు పారిసెల్లి రామరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరావు, డి.ఎల్.నరసింహులు, జమ్మయ్య, సింహాచలం, మహేష్‌బాబు, ఆనందరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

మండల పరిషత్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపిడిఒ నీరజ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి సవర సావిత్రి, వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, ఎఒ బి.రాంబాబు, ఎంఇఒ సిహెచ్.గోవిందరావు పాల్గొన్నారు.

పొందూరు: పొందూరులోని అంబేద్కర్ విగ్రహానికి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు సాకేటి నాగరాజు, మెరక పోతయ్య, కుమిలి రాజేష్, రేగిడి సతీష్, వజ్రగడ హరి, రేగిడి శివ, టొంపల రామారావు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపిడిఒ రమేష్ నాయుడు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

ఆమదాలవలస : ఆర్‌టిసి కాంప్లెక్స్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సనపల అన్నాజీరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు పేడాడ శ్రీరామ్, గోపి, శంకర్, నాయుడు, రాజశేఖర్ పాల్గొన్నారు.


ఎచ్చెర్ల : చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న బాలాజీ


పొందూరు : చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎంఇఒ-2 రాజారావు


ఆమదాలవలస : చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న రవికుమార్


శ్రీకాకుళం అర్బన్ : బహుమతులను అందజేస్తున్న మధుసూదనరావు

ఆదివాసీ ఉద్యమ నాయకులు బాలనాగమ్మ మృతి

ప్రజాశక్తి- మెళియాపుట్టి


ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నాయకులు ఎం.బాలనాగమ్మ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. మండలంలోని పెద్దమడికి చెందిన బాలనాగమ్మ గిరిజన హక్కుల కోసం, పోడు భూములకు పట్టాల కోసం పెద్దమడి, పరశురాంపురం గ్రామాల్లో భూ పోరాటాల్లో కీలకపాత్ర పోషించారు. ఆమె నిర్బంధాలు సైతం లెక్కచేయకుండా చివరి వరకూ ప్రజల పక్షాన పోరాడారు. మహిళలు ఎదుర్కొన్న సమస్యలపై అనేక ఉద్యమాలు చేపట్టారు. బాలనాగమ్మ మృతిపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాసు, జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు సంతాపం తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి- నరసన్నపేట

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మండలంలోని ఉర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన అడ్వైజర్ కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులతో మాట్లాడుతూ ఆస్పత్రిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే... వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. ఆస్పత్రిలో ఓపిని మరింత పెంచాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది రోగులకు అన్నివేళలా అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు జల్లు చంద్రమౌళి, వైద్యాధికారి సుజాత పాల్గొన్నారు.

గణితంపై మక్కువ పెంచుకోవాలి


బహుమతులను అందజేస్తున్న ఉపాధ్యాయులు

వజ్రపుకొత్తూరు: గణితంపై విద్యార్థులు మక్కువ పెంచుకోవాలని గోవిందపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.హరిబాబు సూచించారు. మండల స్థాయి ప్రతిభా పరీక్షలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మంగళవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణితం అనేది ప్రతి సబ్జెక్టుతో అవినాభావ సంబంధం కలిగి ఉంటుందన్నారు. సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యాన నిర్వహించిన మండలస్థాయి గణిత ప్రతిభా పరీక్షలో 9వ తరగతి నుంచి మండల స్థాయి విజేతగా నిలిచిన పి.తనీష్, పదో తరగతి నుంచి ఎంపికైన సిహెచ్.పవన్, 8వ తరగతి నుంచి ఎన్.హర్షిణిలను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణరావు, రాజశేఖర్, ఉమామహేశ్వరి, నాగరాజు, రషీద్, సీతమ్మ, పార్థసారథి పాల్గొన్నారు.


రమేష్‌కు కేక్ తినిపిస్తున్న ప్రభుత్వ విప్ అశోక్

రమేష్ జన్మదిన వేడుకలు

కవిటి: జెడ్‌పిటిసి మాజీ సభ్యుడు, టిడిపి నాయకుడు బెందాళం రమేష్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామయ్యపుట్టుగలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిడిపి నాయకులు సందడి చేశాయి. ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ కేక్ కట్ చేసిన రమేష్‌కు తినిపించారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు, కూటమి నాయకులు పాల్గొన్నాయి.

రాష్ట్రస్థాయి జూడో పోటీలో విద్యార్థి ప్రతిభ

టెక్కలి రూరల్: మండలంలోని పోలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థి ఎం.నవీన్ రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో తనదైన ప్రతిభ కనబరచాడని ప్రధానోపాధ్యాయులు విలియమ్స్ ఒక ప్రకటనలో తెలిపారు. 68వ రాష్ట్రస్థాయి జూడో పోటీలు చిత్తూరు జిల్లా రేణిగుంట వేదికగా ఈ నెల 23, 24, 25 తేదీల్లో నిర్వహించారని, అందులో పోలవరం స్కూల్ విద్యార్థులు కావ్య, నవీన్‌లు పాల్గొని ఎంపికయ్యారని అన్నారు. 50 కేజీల విభాగంలో నవీన్ మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానంలో నిలిచి బ్రాంచ్ మెడల్ గెలుచుకున్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను మెడల్ గెలుచుకున్న విద్యార్థి నవీన్‌ను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ఆరుతడి పంటలపై అవగాహన

సోంపేట : మండలంలోని జింకిభద్ర, రసికొద్ద గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. జగన్మోహనరావు, నర్సింహమూర్తి ఆధ్వర్యాన ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. వాతావరణ మార్పులు దృష్ట్యా రైతులు కోతలకు వెళ్లవద్దని సూచించారు. ధాన్యం కొనుగోలుపై పలు సూచనలు చేశారు. సర్పంచ్ టి.పద్మావతి, ఎన్.పురుషోత్తం, ఎస్.మోహనరావు, ఉమాశంకర్, హరీష్, మౌనిక పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట

- పునాదులను పూడ్చివేసిన అధికారులు
- 'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి- లావేరు

లావేరు జెడ్‌పి పాఠశాల క్రీడా మైదానంలో అక్రమ నిర్మాణం పనులను రెవెన్యూ విద్యాశాఖాధికారులు అడ్డుకుని పునాదులను మట్టితో పూడ్చిపెట్టారు... వివరాల్లోకి వెళ్తే... ఈ నెల 26న 'ప్రజాశక్తి'లో 'లావేరు పాఠశాల మైదానంలో అక్రమ నిర్మాణం' అనే కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి జిల్లా రెవెన్యూ, విద్యాశాఖాధికారులు, తహశీల్దార్ ఎన్ని జోగారావు, ఆర్ఐ రాపర్తి శ్రీనివాసరావు, విఆర్ఒ వేణుగోపాల్ బృందం మంగళవారం అక్రమ నిర్మాణం చేపట్టడానికి ప్రయత్నించిన స్థలాన్ని పరిశీలించారు. అప్పటికే పునాదులు, గుమ్మలు పూడ్చి వేసిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ ప్రదేశం పాఠశాలకు చెందిన స్థలంగానే రికార్డులు గుర్తించారు. ఇక్కడ పాఠశాలకు సంబంధించిన కట్టడాలు నిర్మాణలు తప్ప ఎటువంటి ఆలయాలు నిర్మించడానికి వీలులేదని తహశీల్దార్ హెచ్చరించారు. ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. అలాగే ఈ ప్రదేశాన్ని జిల్లా విద్యాశాఖ ఉప అధికారి వియబత్ అలీఖాన్, పాఠవాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం మీసాల శ్రీనివాసరావు కూడాల పరిశీలించారు. అక్రమ నిర్మాణం పనులు నిలుపుదల కావడంతో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, క్రీడాకారులు 'ప్రజాశక్తి'కి కృతజ్ఞలు తెలిపారు.


ఆక్రమణ స్థలాన్ని పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు


పాఠశాల ప్రాంగణంలో ఆలయ నిర్మాణానికి తీసిన గోతులు (ఫైల్)

పోలీసుల అదుపులో మృతురాలి భర్త

పలాస : కట్నం తీసుకురాలేదనే కారణంతోనే తమ కుమార్తెను బలవంతంగా చంపి ఆత్మహత్యగా చిత్రీకరించారని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టి న్యాయం చేయాలని బాధితురాలి తల్లిదండ్రులు పల్లి సంపతిరావు, ధనలక్ష్మి దంపతులు కోరారు. డిఎస్‌పి వి.వెంకటఅప్పారావు, విచారణ అధికారి, తహశీల్దార్ టి.కళ్యాణచక్రవర్తికి మంగళవారం వాంగ్మూలం ఇచ్చారు. మండలంలోని ఈదురాపల్లిలో పైల నీరజాక్షి సోమవారం ఆత్మహత్యకు సంబంధించి మంగళవారం స్థానిక ప్రభుత్వాస్పత్రి ఆవరణలో మెజిస్ట్రియల్ విచారణ చేపట్టింది. తహశీల్దార్, డిఎస్‌పిలు ప్రత్యేక పర్యవేక్షణ, కెమెరా రికార్డింగ్ మధ్య తల్లిదండ్రులతో, బంధువులతో, గ్రామస్తులతో విడివిడిగా విచారణ చేపట్టారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం వరకూ విచారణ కొనసాగింది. అంతకుముందు పోలీసు, రెవెన్యూ అధికారులు మృతిరాలి గృహాన్ని పరిశీలించారు. అనంతరం మృతి భర్త వినోద్, ఆయన ఆయన తండ్రి, సోదరిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని సిఐ డి.మోహనరావు తెలిపారు.


మృతురాలి భర్తను విచారిస్తున్న డిఎస్‌పి, తహశీల్దార్


నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

గంజాయితో వ్యక్తి అరెస్టు

ఇచ్ఛాపురం: ఒడిశా రాష్ట్రంలోని కందమాల్ జిల్లా నుంచి ముంబయికి అక్రమంగా గంజాయి తరలిస్తున్న రాజమని యాదవ్‌ను అరెస్టు చేసినట్లు సిఐ మీసాల చిన్నంనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా అమ్మకాలపై గట్టి నిఘా పెట్టామన్నారు. రైల్వేస్టేషన్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని అదుపులో తీసుకొని తనిఖీలు చేశామని తెలిపారు. ఆయన వద్ద నుంచి 5.170 కిలో గంజాయి దొరకడంతో ఆయనను అరెస్టు చేశామన్నారు.

వివాహిత అదృశ్యం

కోటబొమ్మాళి: మండలంలోని కమలనాథపురానికి చెందిన వివాహిత ఈ నెల 22 నుంచి అదృశ్యమైందని ఎస్ఐ వి.సత్యనారాయణ మంగళవారం తెలిపారు. బహిర్భూమికి వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లోనుంచి వెళ్లి తిరిగి రాలేదన్నారు. ఎప్పటికీ రాకపోవడంతో అనుమానం వచ్చి పరిసర ప్రాంతాల్లో, బంధువుల ఇళ్లల్లో వెతికారని అన్నారు. ఆమె ఆచూకీ లభించకపోవడంతో ఆమె భర్త నవీన్ ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

పలువురిపై కేసు నమోదు

కోటబొమ్మాళి: స్థానిక ప్రకాష్‌నగర్ కాలనీకి చెందిన జీరు భాస్కరరావుపై తన కోడలు రజిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ వి.సత్యన్నారాయణ తెలిపారు. కాలనీకి చెందిన జీరు ఢిల్లేశ్వరరావుతో తనకు వివాహమైందన్నారు. అయితే కొంత కాలంగా తన మామ భాస్కరరావు తనతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని తనకు న్యాయం చేయాలని రజిని తన ఫిర్యాదులో పేర్కొందన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

అలాగే మండలంలోని గుంజిలోవకు చెందిన మూల చంద్రరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన మెట్ట ఢిల్లేశ్వరరావు, మెట్ట రామారావులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. చంద్రరరావుకు చెందిన పొలం గట్టుపై ఉన్న సరిహద్దు రాళ్లను తొలగించిన విషయమై ఘర్షణ పడ్డారని అన్నారు. దీంతో చంద్రరావు గాయపడ్డారని, క్షతగాత్రుడు స్థానిక ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సబ్సిడీపై గడ్డి కోత యంత్రాలు

కోటబొమ్మాళి: ప్రభుత్వం పాడి రైతులకు సబ్సిడీపై గడ్డి (పశుగ్రాసం) కోత యంత్రాలు అందుబాటులో తెచ్చిందని, కావాల్సిన వారు స్థానిక పశువైద్య కేంద్రానికి సంప్రదించాలని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. చాప్ కట్టర్ ధర రూ.33,970లు ఉండగా, ప్రభుత్వం సబ్సిడీ రూ.13.588 అందిస్తుందని అన్నారు. మిగిలినది లబ్ధిదారులు వాటాగా రూ.20.382లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ యంత్రాలు శ్రీకాకుళం జెడి కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



జలుమూరు : ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

ప్రజాశక్తి- జలుమూరు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కోరారు. మండలంలోని చల్లవానిపేట పిఎసిఎస్ కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అలాగే రైతుల ఖాతాల్లో డబ్బులు 48 గంటల్లో జమ చేస్తామని తెలిపారు. పల్లెల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్రనాయుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెలమల చంద్రభూషణ్, సర్పంచ్‌లు దుంగ స్వామిబాబు బగ్గు గోవిందరావు, మంచిరెడ్డి రామచంద్రరావు, బోడాల బాలకృష్ణ, తర్ర బలరాం, పొన్నాడ దాలయ్య పాల్గొన్నారు.

సరుబుజ్జిలి : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మండలంలోని సింధువాడ సచివాలయ ఆవరణలో డిసిఎంఎస్ ఆధ్వర్యాన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎడి బి.రాజగోపాలరావు, డిసిఎంఎస్ బిఎం ఎం.జగ్గునాయుడు, తహశీల్దార్ ఎల్.మధుసూదన్, డిసిఎంఎస్ ఇన్‌ఛార్జి టి.శ్రీనివాస్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు గోవింద, వెంకట శివానందమూర్తి, సర్పంచ్‌లు గోవింద కామేశ్వరి, తర్లాడ ఈశ్వరరావు, పల్లి సురేష్ పాల్గొన్నారు.


సరుబుజ్జిలి : ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

ఆకట్టుకున్న అంధ కళాకారుల పాటల ప్రదర్శన


నగదు అందజేస్తున్న నారాయణమూర్తి

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణంలోని వాణి విద్యానికేతన్ పాఠశాలలో అంధ కళాకారుల పాటల ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. మంగళవారం దీప్తు వెల్ఫేర్ అసోసియేషన్ ఫర్ బ్లైండ్ సంస్థ ఆధ్వర్యాన పాఠశాలలో అంధ కళాకారులచే పాటలు ఆలపించే కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అంధ కళాకారుల పాటలు ప్రదర్శన విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అంధ కళాకారులు పాడిన భక్తి మాస్ పాటలకు విద్యార్థులు కరతాళ ధ్వనులతో అభినందించారు. కార్యక్రమం అనంతరం అంధ కళాకారులకు పాఠశాల తరపున రూ.పది వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని అందుల సంక్షేమానికి వినియోగిస్తామని సంస్థ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రతినిధులు బలివాడ వెంకటేశ్వర్లు, నారాయణమూర్తి, సంపత్‌కుమార్, హరిబాబు, తరుణ్ అప్పలనాయుడు, ప్రణవి పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయీబ్రాహ్మణులు

నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి కృషి

ఎమ్మెల్యే గొండు శంకర్

ప్రజాశక్తి- శ్రీకాకుకుళం అర్బన్

నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండలంలోని వాడాడలో మంగళవారం నిర్వహించిన వనభోజన మహోత్సవంలో పాల్గొని మాట్లాడారు. నాయీబ్రాహ్మణులను ఆదుకునేందుకు టిడిపి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. మేనిఫోస్టోలో పొందుపరిచిన మాదిరిగా నాయీబ్రాహ్మణులకు సంక్షేమ పథకాలు అందజేసి వారు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా నిలదొక్కునేలా అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యేకు దుశ్శాలువ కప్పి సన్మానించారు.



కెనరా బ్యాంకు బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న విజయలక్ష్మి

అందుబాటులో కెనరా బ్యాంకు సేవలు

ప్రజాశక్తి- పాతపట్నం

పాతపట్నం మండలానికి కెనరా బ్యాంకు సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని విజయవాడ కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్, సర్కిల్ హెడ్ సి.జె.విజయలక్ష్మి అన్నారు. సెంటెన్స్ కాన్వెంట్ సమీపంలోని కెనరా బ్యాంకు బ్రాంచ్‌ను విజయనగరం అసిస్టెంట్ జనరల్ మేనేజర్, రీజనల్ హెడ్ వినోద్ కుమార్, విజయనగరం డివిజనల్ మేనేజర్ వంశీరెడ్డి, సర్పంచ్ ప్రతినిధి సిర్ల జోగారావులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది ప్రభుత్వ రంగ సంస్థ అని, విద్యార్థులకు, రైతులకు, ప్రజలకు అన్ని రకాలుగా అందుబాటులో ఉంటుందన్నారు. పిఎం జీవనజ్యోతి, సురక్ష బీమాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. పర్సనల్ ఇన్సూరెన్స్ లోన్స్ కూడా ఉన్నాయ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక మేనేజర్ డి.మణికంఠ, సర్పంచ్ ప్రతినిధి శిర్ల జోగారావు పాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించడమే తమ లక్ష్యమని ఐసిడబ్ల్యుడిఎస్ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. పురపాలక సంఘ పరిధిలోని 10వ వార్డు మెట్టక్కివలసలో ఐసిడబ్ల్యుడిఎస్ ఆధ్వర్యాన మైక్రో లెండింగ్ లో భాగంగా సంస్థలో నమోదైన ఎస్‌డిజి గ్రూపు సభ్యులకు నిత్యావసర సరుకులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు నాగళ్ల మురళీధర్ యాదవ్ మాట్లాడుతూ సమగ్ర శిశు, మహిళాభివృద్ధి సంస్థ ఎస్‌డిజి గ్రూపు సభ్యులకు నిత్యావసర సరుకులను అందజేయడం శుభ పరిణామమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పర్చేజింగ్ మేనేజర్ జి.కృష్ణారావు, మండల ఎగ్జిక్యూటివ్ ఎం. ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఎల్‌ఐసి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి- పలాస

పలాసలోని ఎల్‌ఐసి బ్రాంచ్ నంబరు వన్‌గా ఉండేలా కృషి చేయాలని ముంబై ఎల్‌ఐసి మేనేజింగ్ డైరెక్టర్ సర్బాల్ భానో అన్నారు. కాశీబుగ్గలో మంగళవారం ఎల్‌ఐసి నిధులు రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించిన ఎల్‌ఐసి నూతన భవనం, క్వార్టర్స్ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖపట్నం డివిజన్ పరిధిలో 20 బ్రాంచ్‌లు ఉన్నాయని చెప్పారు. పలాసలో 1983 ఏడాదిలో బ్రాంచ్ ప్రారంబించి నేటికీ లాబాల బాటలో నడుస్తుందన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ సౌత్ సెంట్రల్ జోనల్ మేనేజర్ పునిత్‌కుమార్, హైదరాబాద్ చీఫ్ ఇంజినీర్ ఆర్.ఎల్.ఎన్.స్వామి, విశాఖపట్నం డివిజనల్ మేనేజర్ శారద ప్రసాద్‌దాస్, విశాఖపట్నం మార్కెటింగ్ మేనేజర్ రాజశేఖర్, పలాస బ్రాంచ్ మేనేజర్ టి.బిసాయి పాల్గొన్నారు.

సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయులే

పొందూరు: సమాజంలో ఆదర్శవంతమైన ఉద్యోగం ఉపాధ్యాయ వృత్తి అని లయిదాం సర్పంచ్ గొర్లె అనంతరామకృష్ణ అన్నారు. లయిదాం ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిదేళ్లుగా ఉపాధ్యాయునిగా పనిచేసి బదిలీపై వెళ్లిన జి.శ్రీనివాసరావు మాస్టారు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్న సందర్భంగా మంగళవారం గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు ఆయనకు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.వెంకటేశ్వరరావు, కొల్లిపేట ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాసరావు, లచ్చయ్యపేట ప్రధానోపాధ్యాయులు జి.రామారావు, గ్రామ విద్యా కమిటీ చైర్మన్ ఐ.రాము, వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



శ్రీనివాసరావును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మత్స్యకారులకు అండగా ఉంటాం

ప్రభుత్వ విప్ అశోక్

ప్రజాశక్తి- కవిటి

కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. 2024-25 ఐటిడిఎ సబ్‌ప్లాన్ పథకంలో భాగంగా సోంపేట, కంచిలి మండలాల పరిధిలోని గిరిజన మత్స్యకారులకు మంగళవారం చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన మత్స్యకారుల జీవనోపాధి పెంపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే వంద శాతం రాయితీతో చేప పిల్లలు పంపిణీ చేసినట్టు తెలిపారు. వీటి ద్వారా వారు స్వయం ఉపాధి పొంది, ఆర్థిక స్థిరత్వం సాధించేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు పాల్గొన్నారు.



కవిటి : చేప పిల్లలు అందిస్తున్న విప్ అశోక్

సోంపేట : మండల పరిధిలోని గిరిజన మత్స్యకారులకు ఐటిడిఎ సబ్‌ప్లాన్ పథకం 2024లో భాగంగా ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ రాయితీపై చేప పిల్లలను పంపిణీ చేశారు. సందర్భంగా మాట్లాడుతూ గిరిజనులకు ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సూరాద చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులు ఉండకూడదు

ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి- పలాస

మద్యం విక్రయాల్లో భాగంగా బెల్ట్ షాపులను నివారించే విధంగా చర్యలు చేపట్టాలని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ డి.శ్రీకాంత్‌రెడ్డి ఎక్సైజ్ అధికారులకు సూచించారు. ఈ మేరకు పలాస ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలు ఆధారంగా మద్యం ఎంఆర్‌పికే విక్రయించేలా చర్యలు చేపట్టాలన్నారు. బెల్ట్‌షాపులను నివారించాలన్నారు. అక్రమ మద్యం విక్రయాలు, నాటుసారా విక్రయాల స్థావరాలపై నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ నెల ఒకటి నుంచి అక్రమ మద్యం విక్రయాలపై పలాస ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో 12 కేసులు నమోదు చేశామని ఎక్సైజ్ సిఐ మల్లికార్జునరావు ఆయనకు వివరించారు.



అధికారులతో మాట్లాడుతున్న శ్రీకాంత్‌రెడ్డి



డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్న పోలీసులు

డాగ్ స్క్వాడ్ తనిఖీలు

ప్రజాశక్తి- ఆమదాలవలస

పురపాలక సంఘం పరిధిలోని పలు ప్రాంతాల్లో గంజాయి, మాదకద్రవ్యాలపై పట్టణ ఎస్ఐ కె.వెంకటేష్ ఆధ్వర్యాన మంగళవారం ముమ్మరంగా డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు. ఇటీవల పట్టణంలో పోలీసులు నిర్వహించిన దాడుల్లో పలువురు యువకులు గంజాయి తో పట్టుబడిన విషయం తెలిసింది. ఎస్‌పి ఆదేశాల మేరకు పట్టణంలోని రైల్వేస్టేషన్, పోలీస్ స్టేషన్ కూడలి, ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిసర ప్రాంతాల్లోని దుకాణాల్లో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు.



పరామర్శిస్తున్న వెంకటరమణ

'కలమట' పరామర్శ

మెళియాపుట్టి: మండలంలోని పట్టుపురానికి చెందిన టిడిపి కార్యకర్త మహమ్మద్ పీర్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి జిల్లా అధ్యక్షులు కలమల వెంకటరమణ మృతుడి కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు. మాజీ ఉపసర్పంచ్ బసవ భాస్కర్‌రెడ్డి అనారోగ్యానికి గురి కావడంతో ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈయన టిడిపి మండల అధ్యక్షులు భాస్కర్ గౌడ్, మండల తెలుగు యువత అధ్యక్షులు బసవ పరమేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉర్లన వసంత్, ఎస్ రామ్మోహన్, ఎల్లంనాయుడు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న రామారావు

సిసి రోడ్డు పనులు ప్రారంభం

కంచిలి: మండలంలోని పురుషోత్తపురం పంచాయతీ బురదపాడులో రూ.14 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం చేపట్టారు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మాదిన రామారావు, రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లెపండగ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో పురుషోత్తంరెడ్డి, బంగారు కురయ్య, రమేష్, దివాకర్ పాల్గొన్నారు.

భవనాన్ని నిర్మించాలని వినతి

ఇచ్ఛాపురం: నూతనంగా ఏర్పాటైన గ్రూపు సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వేమనరెడ్డి గ్రూపు సంఘం అధ్యక్షులు సిల్లా మేఘనాథం కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు నూతనంగా ఏర్పాటైన వేమన రెడ్డి గ్రూప్ సంఘం సభ్యులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సాధికారిక సమితి కన్వీనర్ కొండా శంకర్‌రెడ్డి, నిర్మిలారెడ్డి, లీలారాణి, జానకిరావు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

పాతపట్నం: సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సిఐ వి.రామారావు సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం సంకల్పం కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వాడకంతో వచ్చే ఆరోగ్య పరిణామాలు గురించి, ఆన్‌లైన్ మోసాలపై వివరించారు. కార్యక్రమంలో కళాశాల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నౌపడ : నేరాలు నియంత్రించాలంటే వాటిపై అవగాహన, అప్రమత్తత అవసరమని నౌపడ ఎస్ఐ నారాయణస్వామి అన్నారు. సంతబొమ్మాళి మండలం యమలపేట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సైబర్ నేరాలు, మాదకదవ్యాల వినియోగం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పలు అంసాలపైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రలోభాలకు, మోసాలకు బారిన పడకుండా జాగ్రత్తపడాలని సూచించారు. అత్యవసర సమయాల్లో పోలీసులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గార విశ్వేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మత్తు పదార్థాలు వల్ల కలిగే దుష్ఫలితాలను సిఐ మీసాల చిన్నంనాయుడు, టౌన్ ఎస్ఐ చిన్నంనాయుడు విద్యార్థులకు అవగాహన కల్పించారు.



నౌపడ : అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ నారాయణస్వామి

నరసన్నపేట : విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, తద్వారా సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని నరసన్నపేట సిఐ ఎస్.వి.రమణమూర్తి అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండడంతో నైతికత, మానవీయత అలవాటు పడుతుందని అన్నారు. విద్యార్థులందరూ డ్రగ్స్, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురవరపు సత్యనారాయణ, ఎస్ఐ ఎస్.గురుమూర్తి, అధ్యాపకులు డాక్టర్ మల్లేశు, దుగ్గివలస రాంప్రసాద్, రూపవతి, ఆనందరావు పాల్గొన్నారు.



కోటబొమ్మాళి : నేత్రాలను పరీక్షిస్తున్న వైద్యులు

నేత్రాలపై అప్రమత్తం

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

వివిధ స్వచ్ఛంద సంస్థల ద్వారా గ్రామాల్లో నిర్వహిస్తున్న నేత్ర వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, అలాగే నేత్రాలపై అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎంపిపి, టిడిపి నాయకులు తర్ర రామకృష్ణ అన్నారు. మండలంలోని తిలారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్రీశిమ్మినాయుడు ఛారిటిబుల్ ట్రస్టు ఆధ్వర్యాన విశాఖపట్నం శంకర్ ఫౌండేష్ ఆధ్వర్యాన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. వైద్యులు మనీషా, జాక్సన్, అశ్విన్ నేత్రాలను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేనేజర్ వెంకటరమణ పాల్గొన్నారు.

పలాస : పలాస సాయి ప్రశాంతి మందిరంలో శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో ఉచిత కంటి శాస్త్ర చికిత్స నిర్ధారణ శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరానికి 69 మంది నేత్ర రోగులు హాజరు కాగా, వారిలో ఆపరేషన్‌కు 40 మంది ఎంపికయ్యారు. వీరికి శాస్త్ర చికిత్స కోసం విశాఖ శంకర్ ఫౌండేషన్‌కు పంపించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి జె.సిహెచ్.శ్రీనివాస్, కన్వీనర్ జగదీష్ పాల్గొన్నారు.

కిశోర బాలికల సంరక్షణ అందరి భాధ్యత

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

కిశోర బాలికల సంరక్షణ అందరి భాధ్యత ఎంపిడిఒ రమేష్‌నాయుడు అన్నారు. మండల సమావేశ మందిరంలో ఐసిడిఎస్ సిడిపిఒ కె.పార్వతి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన కిషోర వికాసం మండల స్థాయి శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిషోర బాలికల్లో వచ్చే శారీరక, మానసిక మార్పులను అవగాహన చేసుకునేలా వారిని దృఢమైన వ్యక్తులుగా తీర్చిదిద్దే భాధ్యత తల్లితండ్రులపై, ప్రభుత్వంపై ఉందన్నారు. గ్రామస్థాయిలో డ్రాప్‌పౌట్స గుర్తించి చదువు గొప్పతనం వివరించాలని తెలిపారు. అంగన్వాడీ, విద్య, వైద్య, మహిళా పోలీసు, పంచాయతీ అధికారుల సమన్వయంతో పనిచేస్తూ... బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, వెట్టి చాకిరీ నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిడిపిఒ కిషోర్, అంగన్వాడీ సూపర్‌వైజర్లు ధనలక్ష్మి, విజయలక్ష్మి, జయలక్ష్మి, ఐసిపిఎస్ కౌన్సిలర్ సీత రామ్మూర్తి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఒ రమేష్ నాయుడు



రణస్థలం రూరల్ : అవగాహన కల్పిస్తున్న ప్రసన్నలక్ష్మి

ఆయుష్ వైద్యంపై అవగాహన

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఆయుష్ వైద్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఆయుష్ కోఆర్డినేటర్ పి. జగదీష్ పిలుపునిచ్చారు. 'దేశ్ కా ప్రకృతి పరిక్షాన్ అభియాన్' జాతీయ ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం డిఎంహెచ్ఒ కార్యాలయం నుంచి ఏడో రోడ్ల కూడలి వరకు ఆయుష్ విభాగం ఆధ్వర్యాన మంగళవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉప -కోర్డినేటర్ డాక్టర్ వి.సీతామహలక్ష్మి, డాక్టర్ ఉత్తంరాజు, యోగా ఆర్గనైజేషన్స్ నుంచి కొంక్యాన మురళీధర్, కాంపౌండర్ శేఖరరావు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

రణస్థలం రూరల్ : ఆయుర్వేదం వాడటంపై ఎన్నో ఆరోగ్యకర ప్రయోజనాలు ఉన్నాయని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యధికారిని ఎం.ప్రసన్నలక్ష్మి అన్నారు. ఆయుర్వేద వైద్యంపై మంగళవారం అవగాహన కల్పిస్తూ... కొండములగాం సిహెచ్‌సి నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది జె.రమణ పాల్గొన్నారు.

వైసిపి నాయకులపై ఫిర్యాదు

పలాస : గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నాయకులపై సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగతంగా దూషించారని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిరికట్ల విఠల్‌రావు మండిపడ్డారు. కాశీబుగ్గ డిఎస్‌పితో పాటు స్టేషన్ హౌస్ కార్యాలయాల్లో మంగళవారం ఫిర్యాదులు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోషల్ మీడియాలో వికృత చేష్టలకు పాల్పడిన వారిని శిక్షించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం కొత్త చట్టాన్ని రూపొందించిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో వైసిపి నాయకులు అత్యంత అరాచకానికి తెరలేపారని దుయ్యబట్టారు. సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కుటుంబాలపై కూడా పాశవికంగా పోస్టులు పెట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎపి ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బడ్డ నాగరాజు, సప్ప నవీన్‌కుమార్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న కార్యదర్శులు

పనిభారం తగ్గించాలని వినతి

నందిగాం: పనిభారాన్ని తగ్గించాలని కార్యదర్శులు కోరారు. ఈ మేరకు ఎంపిడిఒ టి.రాజారావును మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ సచివాలయ సిబ్బంది చేయాల్సిన పనులు, సర్వేలు తమపై రుద్దడం సరికాదని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు దీనివల్ల తమ మాతృశాఖలో చేయాల్సిన పనులు చేయక ఇబ్బంది పడుతున్నామని అన్నారు. కార్యదర్శులు కె.సంతోష్‌కుమార్, రమణబాబు, లక్ష్మణరావు, దిలేశ్వరరావు పాల్గొన్నారు.

ఫార్మసీ పోస్టుల మంజూరుపై హర్షం

ప్రజాశక్తి- పలాస

పలాసలో డిఎంఇ పరిధిలోని కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌కు ఇద్దరు ఫార్మసీ ఆఫీసర్లు స్థానికంగా ఉంటూ పూర్తిస్థాయిలో సేవలు అందిచేందుకు పోస్టులు మంజూరు చేయడంపై ఎపి ఫార్మసీ ఆఫీసర్ల సంఘం ఉపాధ్యక్షులు బోనెల గోపాల్, జిల్లా అధ్యక్షులు రేజేటి సుబ్రమణ్యంలు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గతంలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌కు శ్రీకాకుళం నుంచి డిప్యుటేషన్ పద్ధతిలో ఫార్మసీ ఆఫీసర్లు వచ్చి, వెళ్లేందుకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఇటీవల ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఎమ్మెల్యే స్పందించి అసెంబ్లీ సమావేశాల్లో వైద్య ఆరోగ్యశాఖ మంత్రితో మాట్లాడి కిడ్నీ ఆస్పత్రికి వైద్యులు, ఇద్దరు పార్మసీ ఆఫీసర్లను మంజూరు చేయించారని అన్నారు. ఫార్మసీ సంఘం తరుపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి- పర్లాకిమిడి

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఎం నాయకులు దొండపాణి రైతో డిమాండ్ చేశారు. గజపతి జిల్లా పర్లాకిమిడి కొత్త బస్టాండ్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు వివిధ ప్రజా సంఘాల నాయకులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లకు రూ.26 వేలు కనీస వేతనం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ముచ్చి బంగారు, కేదార్ సబర్, రొక్కం లోకనాథం, మురళి, శ్రీను బెహరా పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు